మహిళలకు అండగా సర్కారు

- ప్రజాప్రతినిధులు
- బతుకమ్మ చీరెలు పంపిణీ

దిలావర్‌పూర్ : బతుకమ్మ చీరెలను అందిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

దిలావర్‌పూర్ అక్టోబర్ 5 : మహిళలకు అండగా బీఆర్ఎస్ సర్కారు ఉందని ఎంపీపీ అక్షర పేర్కొన్నారు. గురువారం దిలావర్‌పూర్ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో బతుకమ్మ చీరెలు, కేసీఆర్ కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన తరువాత బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు వచ్చిందని తెలిపారు. క్రీడా సామగ్రిని గ్రామీణ ప్రాంత యువకులు వినియోగించుకోవాలని కోరారు. సహకార సంఘం చైర్మన్ పీవీ రమణారెడ్డి, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్, ఐకేపీ ఏపీఎం సులోచనరెడ్డి,పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సోన్ : బతుకమ్మ చీరెలను అందిస్తున్న జడ్పీటీసీ జీవన్‌రెడ్డి

సోన్‌లో..

సోన్, అక్టోబర్ 5 : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బతుకమ్మ చీరెలను గురువారం సోన్ జడ్పీటీసీ జీవన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి పంపిణీ చేశారు. అలాగే నిర్మల్, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు అందించారు. పీఏసీఎస్ మాజీ చైర్మన్ దాసరి శ్రీనివాస్, పీఏసీఎస్ డైరెక్టర్ బర్మదాస్, ఎంపీడీఓ మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు సుంచు సుప్రజ శ్రీనివాస్, కొప్పుల గంగయ్య, సరిత నవీన్ యాదవ్, ఐకేపీ ఏపీఎం గంగామణి, నాయకులు ప్రదీప్, దాసరి రాజేశ్వర్, గంగాధర్, కాంతయ్య, తదితరులు పాల్గొన్నారు. అలాగే సోన్‌లో మురుగు కాలువల నిర్మాణ పనులను జడ్పీటీసీ జీవన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కృష్ణప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. స్థానిక నాయకులు బుచ్చన్న, రాము, సమీర్, రాజేశ్వర్, గోపి, తదితరులున్నారు.

కమల్‌కోట్‌లో..

మామడ, అక్టోబర్ 5 : కమల్‌కోట్ గ్రామంలో రూ.20లక్షలతో నిర్మించే నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డీసీసీబీ మాజీ చైర్మన్ కొరిపెల్లి రాంకిషన్‌రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ చిక్యాల హరీశ్‌కుమార్ మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానీ అనేక సంక్షేమ పథకాలు ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. సర్పంచ్ రావుల ముత్యంరెడ్డి, ఎంపీటీసీ బొజ్జ రాధ, ఉప సర్పంచ్ ముత్తవ్వ, వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి, రైతు బంధు సమితి మండల కన్వీనర్ గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ పాకాల చంద్రశేఖర్‌గౌడ్,ఎంపీడీవో రమేశ్, నాయకులు నల్ల లింగారెడ్డి, రమేశ్‌రెడ్డి, లక్ష్మీనారాయణ, రఘు, రాజసాగర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

మామడ : బతుకమ్మ చీరెలను పంపిణీ చేస్తున్న నాయకులు



సంఘ సభ్యులకు ప్రొసీడింగ్ కాపీని అందజేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

ప్రొసీడింగ్ కాపీ అందజేత

నర్సాపూర్(జీ), అక్టోబర్ 5 : మండలంలోని బామ్ని గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ భవన నిర్మాణం కోసం రూ. 4.5 లక్షల ప్రొసీడింగ్ కాపీని ముథోల్ ఎంఎల్ఏ జి విఠల్ రెడ్డి తన నివాసంలో అందజేశారు. డీసీసీబీ డైరెక్టర్ తూర్పాటి వెంకటేశ్, బామ్ని సర్పంచ్ పుష్పల నాయకులు పోశెట్టి, ఉత్తం భలే రావు, ఖధీర్, తాటి మహేశ్, సబ్సిడి గజేందర్, కుల సంఘం సభ్యులు భోజన్న, సంతోష్, అనిల్, రాజశేఖర్, భూమన్న, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎంపీపీ కొండ్ర రేఖ, అధికారులు.

నర్సాపూర్(జీ), అక్టోబర్ 5 : మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్పోర్ట్స్ కిట్లను ఎంపీపీ కొండ్ర రేఖ పంపిణీ చేశారు. ఈ కిట్లను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎంపీడీవో వనజ, ఎంపీవో శ్రీనివాస్ గౌడ్, సూపరింటెండెంట్ అనంత విశ్వేశ్వర్, ఎంపీటీసీ మల్లేశ్, కోఆప్షన్ మెంబర్ ఫసి, సర్పంచ్‌లు పోతా గౌడ్, జాదవ్ శ్రీనివాస్, భూమేశ్, చెన్న మహేశ్, నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.

మామడలో..

మామడ, అక్టోబర్ 5 : గ్రామీణ ప్రాంత క్రీడాకారులు స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని వైస్ ఎంపీపీ ఏనుగు లింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో స్పోర్ట్స్‌కిట్లను ఆయన గ్రామాల వారీగా పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఎంపీడీవో రమేశ్, స్థానిక సర్పంచ్ హన్మగౌడ్, మండల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

గృహలక్ష్మి మంజూరు పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ అడ్వాల పద్మ

లక్ష్మణచాంద, అక్టోబర్ 5 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ అడ్వాల పద్మ, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో గృహలక్ష్మీ మంజూరు పత్రాలు, బతుకమ్మ చీరెల పంపిణీ, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మొదటి విడుతలో గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. అలాగే 23 గ్రామాలకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్స్, బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలం మొత్తం మీద మొదట విడుతగా 240 మంది లబ్ధిదారులను గృహలక్ష్మి పథకానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. ఎంపీడీవో శేఖర్, ఎంపీవో నసీరుద్దీన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా గ్రామాల లబ్ధిదారులు పాల్గొన్నారు.

పెన్షన్ డబ్బుల పంపిణీ

సోన్, అక్టోబర్ 5 : సోన్ మండలం న్యూ వెల్మల్ గ్రామంలో కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లను గ్రామ సర్పంచ్ అంకం గంగామణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం స్వామి, ఎంపీటీసీ నాగయ్య, కార్యదర్శి భూపాల్‌రెడ్డి, బీపీఎం శశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ ను సన్మానిస్తున్న వైద్యులు

సూపరింటెండెంట్‌ను సన్మానించిన వైద్యులు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 5 : నిర్మల్ వైద్య కళాశాల సూపరింటెండెంట్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సునీల్ రాథోడ్‌ను గురువారం మర్యాద పూర్వకంగా దవాఖాన వైద్యులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైద్యులు బీ సురేశ్, ప్రమోద్‌చంద్రారెడ్డి, అమరేశ్వర్, అమీనా, మాధవి, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాదాసీదాగా మండల సమావేశం

సోన్, అక్టోబర్ 5 : సోన్ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఎజెండాలోని అంశాలను అధికారులు, ప్రజాప్రతినిధులు చర్చించారు. తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఎంపీవో కలీం, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపీపీ బర్ల మానస హరీశ్‌రెడ్డి

ఎంజేపీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ప్రిన్సిపాల్

నిర్మల్ టౌన్, అక్టోబర్ 5 : నిర్మల్‌లోని మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ సాధించినట్లు ప్రిన్సిపాల్ మోహన్ తెలిపారు. ఈనెల 2 నుంచి 5వ తేదీ వరకు ఆటల పోటీలు జరిగాయి. ఎల్ గీత పరుగు పందెలో తృతీయ స్థానం సంపాదించగా సుజాత రెండోస్థానం, మార్చ్ ఫస్ట్‌లో ఒరవత్ మొదటిస్థానం సాధించినట్లు తెలిపారు. ప్రతిభ సాధించిన విద్యార్థులకు సన్మానించారు.

టెండర్లు

నిర్మల్ చైన్‌గేట్, అక్టోబర్ 5 : నిర్మల్ ప్రధాన దవాఖాన, మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో చెడిపోయిన వస్తువులకు గురువారం వేలం వేసేందుకు ప్రధాన దవాఖానలో టెండర్లు నిర్వహించగా పలువురు సీల్డ్ టెండర్లు వేశారు. సూపరింటెండెంట్ సునీల్ రాథోడ్, తదితరులు ఉన్నారు.